
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
ఆదివారం 2 నవంబర్ 2025 పేజీలు 8






## టౌన్ ప్లానింగ్‌లో

# కలెక్షన్ కింగ్

- అనధికార కట్టడాలపై ఏసీపీపై వెల్లువెత్తుతున్న అవినీతి ఆరోపణలు
- తన పరిధైతే ఒక రేటు.. కాకుంటే మరోరేటు
- అడ్డగోలు అనుమతుల వెనుక లక్షల్లో ముడుపులు
- ప్లాన్ ఇచ్చి ఆపై మరలా ఆపడంలో తనకు తానే సాటి
- కిందిస్థాయి సిబ్బందిపై తిట్ల పురాణం

టౌన్ ప్లానింగ్ పై ఎన్నో అవినీతి ఆరోపణలు.. బెజవాడలో ఎక్కడ చూసిన అనధికార లే అవుట్లతో పాటు అనధికార నిర్మాణాలే ఎక్కువుగా కనిపిస్తాయి. ఆ నిర్మాణాల పక్కనే కమిషనర్ స్థాయి నుంచి సచివాలయంలో టౌన్ ప్లానింగ్ అదికారి వరకు తిరుగుతూ ఉంటారు. కాని ఏ ఒక్కరూ ప్రశ్నించరు. ఎంపీ చెప్పారనో ఎమ్మెల్యే చెప్పారనో లేదా కార్పొరేటర్ చెప్పారనో సిఫార్సులతో వదిలేస్తుంటారు. కాని టౌన్ ప్లానింగ్‌లో ఏసీపీ స్థాయి అధికారిపై ఎన్నో అవినీతి ఆరోపణలు. ఎటువంటి పనైనా చేయగలధిట్ట. తన పరిధి కాకున్న ఎవరితో చెప్పిస్తే పని అయిపోతుందో ఆ నాయకుడితో చెప్పించేసి తన స్థాయి అధికారులను మనదే ఆప్లికేషన్ అంటూ పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నాడనే టాక్ వినిపిస్తోంది.

వివరాలు 2లో



## దేవాలయాల్లో

# భక్తుల భద్రతే ప్రధానం

ప్రతి దేవాలయంలో సదుపాయాల పరిశీలన కమిటీల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

వివరాలు 2లో...

## సముద్రంలో పవిత్ర స్నానమాచరించే

# భక్తులకు ఇబ్బంది కలగకుడదు

భక్తులకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలి : మంత్రి కొల్లు రవీంద్ర

2






## దేవాలయాల్లో భక్తుల భద్రతే ప్రధానం

### ప్రతి దేవాలయంలో సదుపాయాల పరిశీలన కమిటీల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రత్యేక పర్వదినాలు, ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ, ప్రైవేటు దేవాలయాల అధికారులు, నిర్వాహకులు భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకొని అవసరమై అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని.. ప్రతి దేవాలయంలో ప్రధాన ప్రభుత్వ శాఖల అధికారులతో సదుపాయాల కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ భాద్యతలు అప్పగించడం జరుగుతుం దని జిల్లాల కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహణలో ఉన్న దేవాలయాలతో పాటు ప్రైవేటు యాజమాన్యాల ద్వారా నిర్వహణ లో దేవాలయాలలో భద్రత పై జిల్లా కు చెందిన ఆర్డీవోలు, ఏసీపీలు, దేవాదాయ శాఖ అధికారులతో శనివారం కలెక్టర్ కార్యాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మిశ మాట్లాడుతూ ప్రతి మండలం లో ఎంపీడీవో/మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎస్సై, పంచాయతీరాజ్ ఏ.ఈ, విద్యుత్ ఏఈ, ఈవో/దేవస్థానం ధర్మకర్త (ట్రస్టీ)/ఇన్స్పెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి దేవాలయాలను పర్యవేక్షణ భాద్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు.దేవాలయాల్లో క్యూలైన్లు, మరుగుదొడ్లు, ప్రసాద విక్రయ కేంద్రాలు, తాగునీరు, పార్కింగ్, సీసీటీవీలు, సైన్ బోర్డులు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసి నివేదిక సమర్పించాలన్నారు. గతంలో ఆ దేవాలయానికి వచ్చిన భక్తుల సంఖ్య, ఆయా దేవాలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉండే ప్రత్యేక రోజులు, పర్వదినాల వివరాలను తెలియజేయాలన్నారు. ప్రతి దేవాలయంలోనూ అత్యవసర మార్గం (ఎమర్జెన్సీ ఎగ్జిట్) ఏర్పాటు చేయాలని, ఎమర్జెన్సీ నంబర్ ను తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాలయంలోనూ, సమీపాన ప్రమాదానికి కారణమయ్యే ప్రాంతాలను (వల్నరబుల్ పాయింట్స్) గుర్తించి ప్రమాద నివారణకు తగు సూచనలు చేయాలని చెప్పారు. మూడు రోజులలో కమిటీ నివేదిక సమర్పించాలని, కార్తీక పౌర్ణమి, కార్తీక సోమవారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కార్తీక పౌర్ణమి రోజున జరిగే జ్వాలాతోరణం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్.షణ్ముఖం, డిసిపి సరిత, ఆర్డీవోలు, ఏసీపీలు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వీధిలైట్లకు మరమ్మతులు - పిచ్చిమొక్కల తొలగింపు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు ఆదేశాలతో వెలగని వీధిలైట్లకు పంచాయతీ ఎలక్ట్రీషియన్ నాగరాజు శనివారం మరమ్మతులు నిర్వహించారు. అదేవిధంగా శానిటేషన్ అధికారి పవన్ కుమార్ నేతృత్వంలో పంచాయతీ ప్రజారోగ్య సిబ్బంది గ్రామంలోని వేణుగోపాస్వామి గుడివద్దగల వీధుల మార్జిన్లలోని పిచ్చిమొక్కలు, డ్రైనేజీ షిల్ట్ ను తోలగించడం, పల్లపు ప్రాంతాల్లో ని, డ్రైనేజీ నీటిని మోటార్లు పెట్టి తోడడం చేసారు. పనులను కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, శానిటేషన్ అధికారి పవన్ కుమార్, నిర్వాహకులు మురాల నరేష్ తదితరులు పర్యవేక్షించారు.

## క్షేత్రస్థాయిలో వరి పంట పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు పీవీ సత్యనారాయణ

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డా. పి వి సత్యనారాయణ శాస్త్రవేత్తల బృందం స్థానిక మండల పరిధిలోని దాలిపర్రులో అకాల వర్షాలకు దెబ్బ తిన్న వరి పంటను క్షేత్ర సందర్శనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వరి పంట గింజ పాలు పోసుకునే దశ వరకు ఉందని, ఈ అకాల వర్షాలకు పంట దెబ్బతిని తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని, ఈ వర్షాలకు పొడ తెగులు వ్యాప్తి చెందుతుందని, నివారణకు హెక్సాకొనజోల్ 400 మీ.లీ ఎకరానికి మాని పండు తెగులు వ్యాప్తి నివారణకు ప్రోపికోనజోల్ 200 మి లీ ఎకరానికి చెప్పిన పిచికారీ చేసుకోవాలని రైతులకు పరిశోధనా సంచాలకులు డా పివి సత్యనారాయణ రైతులకు సూచించారు. ఈ అధిక ఉష్ణోగ్రతల వలన దోమ ఉధృతి కూడా పెరిగే అవకాశం ఉన్నందున పైమేట్రోజెన్ 120 గ్రా. లేదా డైనోటేఫ్యూరాన్ 80 గ్రా ఎకరానికి చొప్పున పిచికారీ చేసుకోవాలని వివరించారు. వరి ప్రధాన శాస్త్రవేత్త గిరిజా రాణి, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధనా స్థానం ఘంటసాల, మచిలీపట్నం శాస్త్రవేత్తలు, కొడాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ కనకదుర్గ, తుమ్మల చౌదరి బాబు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్‌లో కలెక్షన్ కింగ్

**అనధికార కట్టడాలపై ఏసీపీపై వెల్లువెత్తుతున్న అవినీతి ఆరోపణలు**

**తన పరిధైతే ఒక రేటు.. కాకుంటే మరోరేటు**

**అడ్డగోలు అనుమతుల వెనుక లక్షల్లో ముడుపులు**

**ప్లాన్ ఇచ్చి ఆపై మరలా ఆపడంలో తనకు తానే సాటి**

**కిందిస్థాయి సిబ్బందిపై తిట్ల పురాణం**

**విజయవాడ బ్యూరో, నవంబర్ 1, మేజర్ న్యూస్ :** టౌన్ ప్లానింగ్‌లో ఒక బిల్డింగ్‌కు అనుమతులు తెచ్చుకోవాలంటే అంత ఆషా మాషీ కాదు. ఏ బిల్డింగ్ నిర్మించాలన్న టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతి తప్పనిసరి. సాధారణంగా జి ప్లస్ 2 దాకా ప్లాన్ ఇస్తుంటారు. కొన్ని చోట్ల జి ప్లస్ త్రీ వరకు ఇస్తుంటారు. అంతకమించి కట్టుకోవాలంటే బాండ్లు తప్పనిసరి. అయితే బాండ్లు తెచ్చుకొని నిర్మించాలంటే భవన యజమానికి భారీ ఖర్చు అవుతుంది. అదే అధికారులను మేనేజ్ చేసుకుంటే సగానికి సగం ఖర్చు మిగిలిపోతుందని ప్రతి బిల్డింగ్ యజమానికి తెలుసు. ఇందుకు గాను సచివాలయం టౌన్ ప్లానింగ్ నుంచి పై స్థాయి ముడుపులు భారీగానే వెళతాయనే ప్రచారం జరుగుతోంది.అయితే తాజాగా కలెక్షన్ కింగ్ అడ్డగోలు వ్యవహారాలు బయటకు వస్తున్నాయి. తన పరిధిలో ఎటువంటి అక్రమ నిర్మాణం ఉన్న బిల్డింగ్ యజమానుల నుంచి పెద్ద మొత్తంలోనే తీసుకుంటున్నారనే ప్రచారం జరుగుతుంది. లేకుంటే నిర్మాణం కూల్చివేస్తాం అంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు తన పరిధి కాకున్న ఎవరితో చెప్తే పనులవుతాయో వారిని అక్కడకు పంపించి కాల్ చేపించి మరీ వారి వద్ద కూడా వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఒక ఏరియాలో అనధికార నిర్మాణాలు జరిగితే అక్కడ ఉన్న సచివాలయ టౌన్ ప్లానింగ్ అధికారి స్థానిక బిల్డింగ్ ఇన్ స్పెక్టర్‌కు చెబుతారు.ఆ ఇన్ స్పెక్టర్ తనిఖీ చేసి తన పైస్థాయి అధికారికి చెప్పి యాక్షన్ తీసుకోవాలి. కానిపై స్థాయి అధికారి నుంచి పనులు ఆపమని మాత్రమే మేసేజ్ వస్తోందట. ఈ లోపు భవన యజమాని భయం భయంతో పరుగులు తీసుకుంటూ కార్యాలయానికి వస్తే డీల్ కుదిరితే ఒకే లేదంటే కూల్చివేత ధోరణి అవలంబిస్తున్నారని కలెక్షన్ కింగ్ పై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### కింది స్థాయి సిబ్బందిపై తిట్ల పురాణం

కింది స్థాయి ఉద్యోగులంటే కలెక్షన్ కింగ్‌కు చులకనట. ఎవరు వెళ్ళినా ఆరే తురే అంటూ అసభ్య పదజాలంతో తిడుతుంటారని తోటి ఉద్యోగులతో చెప్పి బాధపడుతుండడం పరిపాటిగా మారింది. మరోవైపు కలెక్షన్ కింగ్ వద్ద పనిచేయలేక చాలామంది వేరే చోటికి ట్రాన్స్‌ఫర్లు పెట్టుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒక వైపు ప్రభుత్వం ఫ్రెండ్లీగా నడుచుకోవాలని సూచిస్తుంటే మరో వైపు ఈ అధికారి మాత్రం అందుకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తారని టాక్ వినిపిస్తోంది. మరీ ముఖ్యంగా పని విషయంలో చెబితే ఏ పనైనా చేస్తామని కాని ప్రతి దానికి చిరాకు పడితే మతలబేంటో అర్థం కావడం లేదంటున్న కింది స్థాయి సిబ్బంది..త్వరలోనే మున్సిపల్ కమిషనర్‌ను కలిసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. చూడాలి ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ సిపి కలెక్షన్ కింగ్ అగడాలకు అడ్డుకట్ట వేస్తారో లేదోనని... **కలెక్షన్ కింగ్ అవినీతి టౌన్ ప్లానింగ్ ఏసీపీ పై మరిన్ని కథనాలు తరువాయి సంచికలో...**

# సముద్రంలో పవిత్ర స్నానమాచరించే భక్తులకు ఇబ్బంది కలగకుడదు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్రంలో పవిత్ర స్నానమాచరించే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడు, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహీద్ తో కలసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కార్తీక పౌర్ణమి సముద్ర స్నానం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ కార్తీకమాసం చాలా పవిత్రమైనటువంటి మాసం అని అందులో కార్తీక పౌర్ణమికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఈనెల 5వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ సముద్రస్నానాలు ఆచరిస్తారన్నారు. కొన్ని సంప్రదాయాలు ఆనవాయితీగా ఆచరిస్తుంటారన్నారు. అలాగే మచిలీపట్నంలో శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు కూడా మొదలయ్యాయన్నారు. పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాలకు, సముద్ర స్నానానికి వస్తుంటారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సజావుగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. గత సంవత్సరం సముద్ర స్నానాలకు లక్షకు పైగా భక్తులు వచ్చారన్నారు. ఈసారి అంతకుమించి వచ్చినా వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళిక బద్ధంగా అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. భక్తుల రాకపోకలకు అవసరమైనన్ని ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. మంగినపూడి బీచ్ వద్ద భక్తులకు అవసరమైన మంచినీరు, మరుగుదొడ్లు తదితర కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇందుకోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు పనిచేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాకపోకలకు ఎలాంటి అంతరాయము కలగకుండా నియంత్రించేందుకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ దేవాలయాల నుండి పులిహోర వంటి ప్రసాదాలను తీసుకుని వచ్చి మంగినపూడి బీచ్ వద్ద భక్తులకు పంపిణీ చేయాలన్నారు. చిన్నపిల్లలకు తప్పిపోకుండా ఇదివరకు లాగా చేతికి టాగులు వేయాలన్నారు. వారికి వేడి వేడి పాలు అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్తీక పౌర్ణమి రోజున సముద్ర హారతి తెల్లవారుజామున 4.30 ం-5 గంటల మధ్య మొదలవుతుందన్నారు. గంగానది లో గంగా హారతి, కృష్ణా నదిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పవిత్ర సంగమం లో నిర్వహించే కృష్ణా హారతి, గోదావరిలో అఖండ హారతి నిర్వహించే విధంగా మంగినపూడిలో కూడా అటువంటి హారతి కార్యక్రమం నిర్వహణకు ప్రత్యేక ఏర్పాటు చేయాలన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, ఈనెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని చాలామంది భక్తులు పవిత్ర స్నానాల కోసం మంగినపూడి సముద్రతీరానికి తరలివస్తారన్నారు. సముద్ర స్నానాల కోసం 1 లక్ష మంది భక్తులు వచ్చే ఆనవాయితీ ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాల్సి ఉందన్నారు. వచ్చే భక్తులకు మంచినీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం ప్రసాద వినియోగం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేయాలన్నారు. అలాగే సముద్రునికి సముద్ర హారతి కార్యక్రమాన్ని కూడా సజావుగా నిర్వహించాలన్నారు. సముద్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందులో భాగంగా గజ ఈతగాళ్లను, పడవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సముద్రంలో లోపలికి వెళ్లకుండా కొద్ది దూరంలోనే సరుగుడు కర్రలతో అడ్డుకట్ట వేయాలన్నారు. భక్తులు వాటిని దాటిముందుకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. మంగినపూడి బీచ్ వద్ద పారిశుధ్యం ఏర్పాట్లు సజావుగా జరగాలని ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించే ఏర్పాట్లు చేయాలన్నారు. వీలైనంత ఎక్కువగా చెత్త బుట్టలను, పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. చెత్త వస్తువులను ఎక్కడపడితే అక్కడ భక్తులు వేయకుండా చెత్తబుట్టలోనే వేయాలని మార్గ నిర్దేశం చేయాలన్నారు. సముద్ర తీరాన అంగళ్లను జాతీయ పతాకం యివతలే ఉండేటట్లు గట్టిగా పర్యవేక్షించాలని, ఎక్కడ కూడా ప్లాస్టిక్ వాడకం లేకుండా చూడాలని సూచించారు. మొబైల్ మరుగుదొడ్లను ప్రత్యేకించి అవసరమైనన్ని ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో నిలిచి ఉన్న వర్షపు నీటిని తోడేందుకు గల్ఫర్ యంత్రాలను రప్పించాలన్నారు. ఆర్డిఓ, డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ కలిసికట్టుగా మంగినపూడి బీచ్ ను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. సముద్రునికి హారతి ఇచ్చేందుకు వేద పండితులను సిద్ధం చేయాలన్నారు. సముద్ర తీరంలో ఎలాంటి చీకటి లేకుండా విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలన్నారు. సముద్ర తీరాన భక్తులు పాటించవలసిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు తెలియ చేసేందుకు పి.ఎ. సిస్టం సజావుగా ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు దుస్తులు మార్చుకొనుటకు ప్రత్యేకంగా గదులను ఏర్పాటు చేయాలన్నారు.

బీచ్ కు వెళ్లే రహదారిలో గుంతలు పడి ఉంటే వాటిని వెంటనే పూడ్చాలన్నారు. భక్తులకు ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే చూసేందుకు మూడు చోట్ల ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్లను సిద్ధంగా ఉంచాలన్నారు. శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో మంచినీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లతో పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నగరం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా ఆర్టీసీ బస్సులను మంగినపూడి బీచ్కు నడపాలన్నారు. ఆటో డ్రైవర్లు సామర్థ్యానికి మించి అధిక లోడుతో భక్తులను తీసుకొని రావద్దని, అధిక ధరలు వసూలు చేయరాదని ముందుగానే వారికి తెలియజేయాలన్నారు.

జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అవసరమైన మేరకు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలకు, సముద్రంలో ప్రమాదాల నివారణకు ఎలాటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. సముద్రంలో భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా పోలీసులు,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామన్నారు. సీసీ కెమెరాలు, ఫాల్కన్ వాహనము ఏర్పాటు చేసి ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన వెంటనే పసిగట్టి నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల నిలుపుటకు సరైన పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా పర్యవేక్షిస్తామని, గతంలో కంటే మెరుగ్గా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు,మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల ఎస్ ఈ లు రమణ రావు, సత్యానందం, సోమశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేష్,రవాణా అధికారి శ్రీనివాస్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డీఎస్పీ రాజా, తదితర అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ పోటీల నిర్వహణ



పామర్రు మేజర్ న్యూస్ : జనవిజ్ఞాన వేదిక పామర్రు మండలం శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి సైన్స్ చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు ను స్థానిక శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండలంలోని 14 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 42 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. జమీదగ్గుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో, కొత్త నిమ్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. అనంతరం ప్రగమతిలీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక పామర్రు మండల కన్వీనర్ డాక్టర్ పి.సురేష్ చంద్రారెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దునుకు రఘునాధరావు, కె.నాగమల్లేశ్వర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల కోటేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్త పెనుమాల వెంకటేశ్వరరావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డాక్టర్ పి.సురేష్ చంద్రారెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. సైన్స్ విజ్ఞానం లేని వారిలో మూఢనమ్మకాల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఎలాంటి శాస్త్రీయత లేని మూఢ నమ్మకాలకు, ఆచార, సాంప్రదాయాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. వేనూళ్ళ పాతుకుపోయిన మూఢాచారాలు రూపుమాపకపోతే సమాజం దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సురేష్ చంద్రారెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం



మొవ్వ మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం లెక్చరర్ డాక్టర్ ఎం.సుందర రావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ 1953, అక్టోబరు 1న జరిగింది, మద్రాసు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే జిల్లాలను వేరు చేసి, కర్నూలును రాజధానిగా కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. ఈ ఉద్యమం పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షతో ఉచ్ఛస్థాయికి చేరి ఆయన మరణం తర్వాతనే సఫలీకృతమైంది. టంగుటూరి ప్రకాశం పంతులు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. తరువాత, 1956 నవంబరు 1న తెలంగాణ ప్రాంతాన్ని కలిపి 'ఆంధ్రప్రదేశ్' గా అవతరించింది అని చెప్పారు. కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డా.ఎం. సుందర రావు మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను వేరుచేయాలని కోరుతూ తెలుగువారు ఉద్యమించారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం, 1956 ప్రకారం, ఆంధ్ర రాష్ట్రం హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే తెలంగాణ ప్రాంతంతో కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావించింది. విభజన పరిస్థితులు దృష్ట్యా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నుంచి 2014లో తెలంగాణ విడిపోయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నవంబర్ 1 జరుపుకుంటున్నామని తెలియజేశారు. కావున విద్యార్థిని విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాముఖ్యతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కేర్ మంజుల, లైబ్రేరియన్ డాక్టర్ టి శ్రీకాంత్, డాక్టర్ ఎల్వీ కృష్ణారావు కెప్టెన్ ఆర్ వెంకయ్య డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ అనిల్ కుమార్, శ్రీ సత్యనారాయణ మూర్తి,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమానికి పాలకవర్గం కృషి చేయ్యాలి

పెడన, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరు రైతు సంక్షేమానికి కృషి చేయాలని దీనిలో భాగంగా వ్యవసాయ సంఘాలలో చైర్మన్, సభ్యులకు కూడా రైతు సంక్షేమం గురించి పాటుపడాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పెడన జయలక్ష్మిప్రాథమిక వ్యవసాయ సంఘం త్రిసభ్య పాలకవర్గ అధ్యక్షుడు గా యర్రపోతునాగేశ్వరావు, సభ్యులుగా బూసం దొలంబ,కూనపరెడ్డి రంగయ్య నాయుడు లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని చెబుతూ కూటమి నాయకుల సహకారంతోనే నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్ళుతున్నామని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలోల్కి తీసుకెళ్లాలని కూటమి నాయకులను కోరారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ జయలక్ష్మి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రైతుల సంక్షేమ పథకాలను అందించడంలో చరిత్ర కలిగిందని అన్నారు. కృష్ణాజిల్లా లోనే సామర్థ్యం కలిగిన సంఘంగా గుర్తింపు పొందిందని చెప్పారు.పాలకవర్గ అధ్యక్షుడు గా వున్న యర్రపోతునాగేశ్వరావు సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని కోరారు.రాజకీయంగా నాకు మంచి అవకాశాలను కల్పించిన సంఘం జయలక్ష్మి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అని వెల్లడించారు. ప్రజా ఆకాంక్ష తోనే కుటమి ప్రభుత్వం ఏర్పాటు రైతుల లకు ఇబ్బందులు సృష్టిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొరియర్ శ్రీను, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, అబ్దుల్ ఖయ్యూం(హన్ను) చందన నారాయణరావు, కౌన్సిలర్ మట్టా శివ పావని,టీడీపీ నాయకులు కమ్మగంటి వెంకటేశ్వరావు నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు ప్రసంగించారు.

## తుఫాన్ బాధితులకు నిత్యవసరాల పంపిణీ



తోట్లవల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొద్దపాడు గ్రామ సచివాలయం వద్ద మోంథా తుఫాన్ బాధితులకు శనివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బొద్దపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకరరావు బొద్దపాడు, చినపులిపాక గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.శివశంకర్, శ్రీనివాసరావు, వసంత కుమార్, విఆర్ ఓ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, తిరుపతయ్య, నాగభూషణం, ప్రసాద్, డీలర్ శేషుబాబు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ ఓపెన్ హౌస్ పై అవగాహన



మొవ్వ మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు గుడివాడ ఎస్డిపిఓ వి. ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. సుభాకర్, కూచిపూడి ఎస్సై కే. ఎన్. విశ్వనాథ్ ఆధ్వర్యంలో పోలీస్ అమరజీవుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కూచిపూడి పోలీస్‌స్టేషన్లో శనివారం మొవ్వ, కూచిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పోలీసు ఓపెన్ హౌస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్ రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

పామర్రు మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అందజేశారు. మండల పరిధిలోని ఉరుటూరు గ్రామానికి చెందిన నర్రా ఇందిర కు మంజూరైన 30 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే కుమార్ రాజా స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొనుగంటి సందీప్, చాట్ల రమేష్, మంతెన రామాంజనేయులు పాల్గొన్నారు.

## సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్‌లో యువతను సత్కరించిన యూపీ సీఎం యోగి



విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్ బ్రాండ్ సామ్‌సంగ్, గోరఖ్‌పూర్‌లో 1600 మంది యువకులను సత్కరించడం ద్వారా తన ప్రధాన సాంకేతిక విద్యా చొరవ, సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ లో ఒక ప్రధాన మైలురాయిని సాధించింది. యోగి బాబా గంభీర్‌నాథ్ ప్రేక్షాగృహ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న విద్య, డిజిటల్ చేకూర్పు పట్ల ఈ చొరవ చేసిన కృషిని ప్రశంసించారు. భారత ప్రభుత్వ స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా మిషన్‌లకు అనుగుణంగా, సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా, కోడింగ్, ప్రోగ్రామింగ్‌లలో అవ సరమైన నైపుణ్యాలను అందిస్తుంది. కంపెనీ ప్రధాన సీఎస్ఆర్ ప్రోగ్రామ్ అయిన సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ఇప్పుడు 10 రాష్ట్రాలకు విస్తరించి ఉంది, 2025 నాటికి దేశవ్యాప్తంగా 20 వేల మంది విద్యార్థుల నైపుణ్యాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 69వ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



పెడన,మేజర్ న్యూస్ : పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యం లో 69వ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొల్లూరి సత్యనారాయణ( చిన్న )తెలిపారు. ఈ మేరకు పాత కూరగాయల మార్కెట్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం కళ్యాణ మండపంలో గల మరో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లూరి మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసి మనకి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొచ్చిన అమరజీవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు అని అమరజీవి ప్రాణ త్యాగంతో భారతదేశంలో పలు భాషా ప్రయుక్త ఏర్పడ్డాయని అన్నారు.

పశ్చిమ గోదా వరి జిల్లా పెనుగొండ ఊరుకు వాసవి పెనుగొండ గా మారుస్తున్నట్టు ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి వెంకట వరప్రసాదరావు, కొల్లూరి రాజా, కొత్త.మురళీకృష్ణ, భవిరిశెట్టి నాగేశ్వరరావు, బొలిశెట్టి బాలరాజు, పద్మనాభుని వెంకటేశ్వరరావు, పాదర్తి శ్రీను, మామిడి సావిత్రి, కొల్లూరి పద్మ, మామిడి గుప్తా,తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రాష్ట్ర మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ.విద్యాసాగర్ నాయుడు, సహాయ కలెక్టర్ ఫర్వీన్ జాహిద్, డిఆర్ఓ చంద్రశేఖర రావు తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుతో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పునాది వేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకు ఆయన నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలర్పించి అమరజీవి అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు

## మొంథా తుఫానులో మెరిసిన మానవత్వం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ధ్యానపాటి వరలక్ష్మి స్వామి దంపతులకు ఉపాధి కొరకు 11వేల రూపాయల విలువైన కుట్టుమిషన్ ను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ నవీన్ మిటల్ కాలనీకి చెందిన వరలక్ష్మి స్వామి దంపతులకు కుట్టు మిషన్ ను ఉచితంగా బండి రామకృష్ణ అందజేశారని తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం జనవాణి జనసేన భరోసా కార్యక్రమానికి వచ్చి తమ కుటుంబ పరిస్థితిని తెలిపి ఆదుకోవాలని భర్త స్వామి రోడ్డు ప్రమాదంలో కాలువిరిగి ఇంటి వద్ద ఉంటున్నారని ఇద్దరు పిల్లలతో ఇల్లు గడవడం ఇబ్బందిగా ఉంటుందని వరలక్ష్మి తన ఇంటి పరిస్థితిని తెలుపుతూ కన్నీరు పెట్టుకుందనివారి ఆర్థిక పరిస్థితికి చలించిన జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఉపాధి కొరకు ఏం కావాలో కోరుకోవాలని తెలిపారని తనకు బట్టలు కుట్టటంవచ్చు ఒక కుట్టు మిషన్‌ను అందజేస్తే నా కుటుంబాన్ని పోషించుకుంటానని రామకృష్ణ వద్ద తనగోడును వెళ్ల బోసుకుందని గడ్డంరాజు పేర్కొన్నారు. తుఫాను కారణంగా బండి రామకృష్ణ పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో కొనసాగించామని తుఫాను ప్రభావంతో ఉపాధి కోల్పోయిన పేద ప్రజలకు జనసేన పార్టీ ఇంచార్జ్ రామకృష్ణ నిత్యవసర వస్తువులు కూరగాయలు ఆర్థిక సాయంతో పాటు పలుచోట్ల ఇంటి నిర్మాణానికి తన వంతు సహాయంగా ఆర్థిక సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని అందులో భాగంగా ధ్యానపాటి వరలక్ష్మి స్వామి దంపతులకు 11000 వేల రూపాయల విలువైన కుట్టు మిషన్ రామకృష్ణ అందజేశారని గడ్డంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు ఏరువాహేమశ్రీ, గంపలభవాని,వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు మండల పట్టణ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసి ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో మొంథా తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. నష్టపోయిన రైతులను కూడా ఆదుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే నష్టం అంచనా వివరాలను వ్యవసాయ శాఖ ద్వారా సేకరిస్తున్నారని వివరాలు అందిన వెంటనే నష్టపరిహారం కూడా చెల్లిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, రేషన్ డీలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

### నెలలో మొదటి తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నాం..మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం రూరల్ మేజర్ న్యూస్ :** దేశంలోనే అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, పేదల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం, పెదపట్నం గ్రామంలో శనివారం ఉదయం మంత్రి పింఛన్లు పంపిణీ చేశారు. కొన్నేళ్లుగా పక్షవాతం, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన గ్రామానికి చెందిన దాసి గంగా భవాని అనే మహిళకు మంత్రి రూ. 15 వేల పింఛను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ నెలలో మొదటి తేదీనే పింఛన్లు అందిస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రూ.70తో పింఛన్ల కార్యక్రమానికి నాడు శ్రీకారం చుట్టారని, దానికి కొనసాగింపుగా 2014 – 2019 టిడిపి ప్రభుత్వ పరిపాలన కాలంలో రూ.200 ల పింఛన్ మొత్తాన్ని ఒకేసారి రూ.2 వేలకు పెంచిన ఘనత నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పేదవాళ్లను ఆర్థికంగా ఆదుకుందన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న అభాగ్యులకు రూ.15 వేలు పింఛన్ అందించి వారి జీవితాలకు అండగా నిలబడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 64 లక్షల మందికి ప్రతి నెల ఒకటవ తేదీనే ఇంటింటికి పించను అందిస్తున్నామని, దీనికోసం సంవత్సరానికి దాదాపు రూ.35 వేల కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలో 18,297, గ్రామీణ ప్రాంతంలో 11,749 పింఛన్దారులకు ప్రతి నెలా వారి చేతికి సకాలంలో అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

ప్రతి నెల మొదటి రోజునే నూరు శాతం పింఛన్లు పంపిణీ చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇంటి వద్దనే వారికి పింఛను అందిస్తున్నామని అన్నారు. అనంతరం ఆయన సముద్ర తీరం దగ్గర ఉన్న గొల్లగూడెం గ్రామాన్ని సందర్శించి తుపాను సమయంలో అంతా సురక్షితంగా ఉన్నారా.. అంటూ ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు రావడం లేదని, తమ గ్రామం మధ్యలో ఉన్న చెరువుకు ర్యాంప్ నిర్మించాలని, సముద్రపు పోటునీరు గ్రామంలోనికి రాకుండా చుట్టూతా కరకట్ట నిర్మించాలని కోరారు. 15 రోజులకొకసారి తప్పనిసరిగా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆయా పనుల నిర్మాణాలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంత్రి వెంట ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ గోకవరం పిఎసిఎస్ ప్రెసిడెంట్ మీనవల్లి నాగేశ్వరరావు,, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ చేబోయిన సత్యం, మధు, గడిదేసి రవి, దాసి విజయకుమార్ తదితర కూటమి నాయకులు, మచిలీపట్నం నార్త్ మండల తహసిల్దార్ నాగభూషణం, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మత్స్యకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం రూరల్ మేజర్ న్యూస్ :** మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మంత్రి మచిలీపట్నం మండలంలోని కానూరు, తాళ్లపాలెం గ్రామాలలో మత్స్యకార కుటుంబాలకు మొంథా తుపాను నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. తుపాను సమయంలో ప్రజల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ప్రజల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కానూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో అధికారులందరినీ అప్రమత్తం చేసి తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులు అందించిందన్నారు. తుపాను సమయంలో ఉపాధి కోల్పోయిన తీర ప్రాంతంలోని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం, పంచదార, కందిపప్పు, నూనె, బంగాళదుంపలు ఒక్కొక్క కేజీ చొప్పున నిత్యావసర సరుకులు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఇది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి ఘనతేనని చెబుతూ అందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇది మంచి ప్రభుత్వం అని పేర్కొన్నారు. గతంలో విపత్తుల సమయంలో ఈ రీతిన ఏ ప్రభుత్వం బాధితులకు సహాయం అందించియుండలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. చెరువులు, పడవలు, వలలు దెబ్బతిన్న వాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట అంచనాలు తయారు చేస్తున్నామని, మత్స్యకారులతోపాటు చేనేత, వ్యవసాయ రైతులు అందరికీ తగిన న్యాయం చేసి ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి జి మోహన్ రావు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, గోకవరం పిఎసిఎస్ ప్రెసిడెంట్ మీనవల్లి నాగేశ్వరరావు,, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్ తదితర కూటమి నాయకులు, మచిలీపట్నం నార్త్ మండల తహసిల్దార్ నాగభూషణం, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సహాయ ఫౌండేషన్ పేద ప్రజలకు సహాయం అందించడంలో చెరగని ముద్ర




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత 10 ఏళ్లుగా సహాయ ఫౌండేషన్ నిర్విరామంగా పేద ప్రజలకు, సమాజానికి అందిస్తున్న సేవలకు ఆసక్తుడనైనను అని విజయవాడ స్పందన సేవా సమితి అధ్యక్షులు ఇమ్మానేని కృష్ణ ప్రసాద్ అన్నారు. తన పుట్టిన రోజు వేడుకలను సహాయ సేవా క్యాంటీన్ లో చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు నేటికి 1958 సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం అనన్యసామాన్యం అని ఆయన అన్నారు. అతి త్వరలో 2000 ఈవెంట్ కు తన టీమ్ సభ్యులతో హాజరు అవుతానని ఆయన అన్నారు. విజయవాడ నుండి వచ్చిన స్పందన బృందానికి సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ స్వాగతం పలికి వారికి శాలువ కప్పి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. విజయవాడ నుండి ట్రావెలర్ లో వచ్చిన తమ బృందాన్ని చూసి చాలా సంతోషం కలిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా, మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ, కాళీ బేకరీ కోటి, అంకాల రామకృష్ణ, మాదిరెడ్డి శ్యామ్, మాదిరెడ్డి హరగోపాల్ బడుగు ఉమాదేవి, ఖాజా, రాము, సుధాబత్తుల లక్ష్మి, బట్ట విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







# పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారి

## నాణ్యమైన విద్యను అందించాలి

## రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారి శైలజ

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారి, సీనియర్ ప్రోగ్రామ్ లీడర్, కైవల్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్, ఏపీ సీమేట్ అధికారి కె.శైలజ శనివారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల పనితీరును పరిశీలించడంతోపాటు పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని తరగతుల విద్యార్థులతో ఆమె మాట్లాడారు. విద్యార్థుల యొక్క విద్యా స్థాయిలను పరీక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించడానికి, అత్యుత్తమ మార్కులు పొందడానికి విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. పదవ తరగతిలో సాధించిన మార్కులతోనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చని, పదవ తరగతి మార్కులు అందరు విద్యార్థులకు కీలకమని, వాటి ఆధారంగానే భవిష్యత్తులో ఏమి చదువుకోవాలి, అనుకున్న స్థాయిని ఎలా చేరుకోవాలి, లక్ష్యాన్ని ఎలా సాధించాలి అనేది నిర్ణయించబడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. కృషి, పట్టుదల, తపన, ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం, మంచి సంకల్పం ఉంటే అనుకున్న లక్ష్యాన్ని తేలికగా సాధించవచ్చని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుని గదిలో, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించే అనేక కార్యక్రమాల గురించి, విద్యా సంబంధమైన, పరిపాలనా పరమైన, అనేక విషయాల గురించి, బోధనా పద్ధతుల గురించి, పదవ తరగతి విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించడానికి, ఎక్కువమంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించడానికి అవసరమైన సలహాలను, సూచనలు ఇచ్చి, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. శనివారం పాఠశాలలో జరుగుతున్న, "నో బ్యాగ్ డే" కార్యక్రమాలను పరిశీలించారు. ప్రాథమిక స్థాయి తరగతులకు వెళ్లి అక్కడ విద్యార్థులతో మాట్లాడి "నో బ్యాగ్ డే" ఏ విధంగా నిర్వహించబడుతుంది, దాని లక్ష్యం ఏమిటి అనే వాటి గురించి వివరించి చెప్పారు. ప్రాథమిక తరగతుల విద్యార్థులకు బోధన చేసేటప్పుడు ఆటల ద్వారా, పాటల ద్వారా, బోధన ఎంజాయ్ చేసే విధంగా, ఉత్సాహపరిచే విధంగా, పిల్లలను ఆకట్టుకునే విధంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అన్ని తరగతుల విద్యార్థుల యొక్క నోట్స్ పుస్తకములు పరిశీలించారు. చేతిరాత ఏవిధంగా ఉంది అని పరిశీలించారు. అందమైన చేతిరాత రావడం కోసం ఏవిధంగా కృషి చేయాలో సూచించారు. అందమైన చేతిరాత కలిగి ఉండడం ద్వారా, మంచి మార్కులు సాధించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. కొంతమంది విద్యార్థుల యొక్క చేతిరాత చాలా బాగుందని విద్యార్థులను ప్రశంసించారు. ప్రాథమిక స్థాయి తరగతుల పిల్లలు పాడిన అనేక రకాల పాటలు, పద్యాలు, డాన్సులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు ఆటపాటల ద్వారా బోధన చేయడం ద్వారా, ప్రాథమిక స్థాయి పిల్లలను బాగా ఆకట్టుకోవచ్చని, క్వాలిటీ విద్యను అందించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు దాతల ద్వారా అందుతున్న సహకారాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు యొక్క ప్రోత్సాహం ఉండటం హర్షణీయమని దాతలను కొనియాడారు. పాఠశాలలో అమలు జరుగు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వంట ఏజెన్సీ నిర్వాహకులకు నాణ్యమైన భోజనాన్ని అందించడానికి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి, ప్రతిరోజు మధ్యాహ్న భోజనంలో వంటల గురించి, రోజువారి మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ మధ్యాహ్న భోజనం మంచిగానే ఉంటుందని బదులిచ్చారు. పాఠశాలలో ఉన్న మరు గుదొడ్ల శుభ్రత గురించి పరిశీలించారు. స్వీపర్ కు పాఠ శాల మరుగుదొడ్ల యొక్క శుభ్రతలో మరింత జాగ్రత్త పాటించాలని, ఎక్కడా కూడా అపరిశుభ్రంగా ఉండకుం డా ప్రతిరోజు శుభ్రపరచుకోవాలని సూచించారు. పాఠ శాలలో అమలు జరుగుతున్న "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ అమరావతి" కార్యక్రమాల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, ఉపాధ్యాయులకు పాఠశాల రికార్డుల నిర్వహణలో అవసరమైన సూచనలు ఇచ్చారు. పాఠశాల పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేసిన ఆమె ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణు గోపాలరావు, ఉపాధ్యాయ బంధాన్ని అభినందించారు.

# మానవసేవే మాధవ సేవ

## సూఫీ సేవ సదన్ ద్వారా సేవా కార్యక్రమాలు

## ప్రేమే లక్ష్యం సేవే మార్గం

## సూఫీ సేవ సదన్ చైర్మన్ షేక్ మొహమ్మద్ ఫైజాన్







**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** సూఫీ సదన్ కాషాన ఏ రహమత్ ట్రస్ట్ ద్వారా కులమతాలకు అతీతంగా సుమారు గత 20 సంవత్సరాల నుంచి నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని సూఫీ సేవా సదన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ ఫైజాన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సూఫీ సేవా సదన్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కళ్ళజోళ్ళు, కంటి ఆపరేషన్లు, నిరుపేద వివాహాలకు నిత్యావసర సరుకులు, మట్టి ఖర్చులకు కొంత నగదు, పేద విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు, చీరలు అందించామన్నారు. భవానీ భక్తులకు ఫలహారాలు, క్రిస్టమస్ కేకులు, ముస్లిమ్స్ పండుగలకు అన్నదానం ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆకలిగా ఉన్నవారికి అన్నదానం చేస్తూ ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడమే తమ ధ్యేయం అన్నారు. తన తండ్రి కీర్తిశేషులు షేక్ అబ్దుల్లా బాషా వారసుడిగా తెలుగుదేశం పార్టీలో గత 25 సంవత్సరాల నుండి ఎన్నో పదవులు చేసి పార్టీ బలోపేతం కోసం కష్టపడుతూ ఈరోజు టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నామన్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో తన సోదరులు అండగా నిలుస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ పేదవారి కోసం పుట్టిందని ఆనాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తూ పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. పార్టీ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు తోడుగా ఉంటామని తెలిపారు.

### కార్యాలయం మూడవ తేదీన ప్రారంభం

సూఫీ సేవా సదన్ 20వ వార్షికోత్సవం సందర్భంగా సూఫీ సేవ సదన్ ట్రస్ట్, తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఈనెల మూడవ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభిస్తున్నామన్నారు. ప్రారంభకులు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్ (చిన్ని), మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కేడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం పలువురు నాయకులు పాల్గొంటారని తెలిపారు.



## చౌకధరల దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత

జి కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం పట్టణంలో రెండు చౌక ధరల దుకాణాలను స్థానికులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు 5నెంబరు దుకాణం తమ్మిశెట్టి రజనికి, 43వ దుకాణాన్ని పాకలపాటి పార్వతికి ప్రభుత్వం కేటాయించింది. వీటిని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎల్.ఓ.సి అందజేత... మైలవరం మండలంలోని మర్సుమల్లి గ్రామానికి చెందిన అనారోగ్య బాధితుడు గొల్లపూడి నాగేశ్వరరావుకు వైద్య చికిత్సల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను కూడా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం మైలవరంలో అందజేశారు.

## తుఫాన్ బాధితులకు నిత్యవసరాలు పంపిణీ



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదపారుపూడిలో మోంథా తుఫాన్ బాధితులకు ప్రభుత్వం సరఫరా చేసిన బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో 11 మంది బాధితులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చప్పిడి సమీర, తహసిల్దార్ బి.శ్రీనునాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ ఎండిఓ వంగా శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి ఈశ్వరి కుమారి, వీఆర్వో రాజబాబు తదితరులతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రైన్ లో తూటు కాడ తొలగింపు పనులు ప్రారంభం

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో వెస్ట్ సైడ్ ఛానల్ లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటుకాడని ఎస్కేవేటర్ ద్వారా తొలగించే పనులకు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శ్రీకారం చుట్టారు. రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి స్వయంగా ముందుకు వచ్చి ఈ పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను తాను సమకూరుస్తానని ప్రకటించడంతో ఎమ్మెల్యే కుమార్ రాజా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కనకదుర్గమ్మ కాలనీ వద్ద డ్రై న్ లో గుర్రపు డెక్క, తూటు కాడ పెరిగి నీరు కిందకు పోయేందుకు రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో గురుమూర్తి నిధులు అందించేందుకు ముందుకు రాగా ఆయనను ఎమ్మెల్యే కుమార్ రాజా అభినందించారు. తుఫాన్ కారణంగా పొలాల్లో ఉన్న నీరు కిందకు దిగేందుకు తూటుకాడ, గుర్రపు డెక్క ను తొలగించడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు వీరంకి వెంకట గురుమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లెం వంశీకృష్ణారెడ్డి, ఉప్పులూరు గోపాల కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# గిరిజన యోధుల త్యాగాలు చిరస్మరణీయం





**ఎన్‌టీఆర్ జిల్లా, నవంబర్ 01, మేజర్ న్యూస్ :** ప్రాణాలను పణంగా పెట్టి భావితరాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఎందరో గిరిజన యోధులు గొప్ప పోరాటం చేశారని, వారి త్యాగాలు చిరస్మరణీయమని.. మహనీయుల ఆశయాల స్ఫూర్తిగా ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఈ నెల 15న జన జాతీయ గౌరవ దినోత్సవం (బిర్సా ముండా జయంతి) సందర్భంగా ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు గిరిజన స్వాభిమాన ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. గిరిజన సంక్షేమం కోసం విశేష కృషిచేస్తున్న వారితో కలిసి బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర తదితర యోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం కోసం ఆరోగ్యం, ఆవాసం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, తాగునీరు, విద్య, మౌలిక వసతుల కల్పన తదితరాల్లో వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్న తంగా ఎదుగుతూ తోటివారు ఎదిగేందుకు చేయూతనివ్వాలన్నారు. బాగా చదువు కొని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకొని, సుస్థిర ఉపాధిని, జీవన ప్రమాణాలను సొంతం చేసుకోవాలన్నారు. ఒకవైపు మూలాలను మరిచిపోకుండా మరోవైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, గిరిజన తండాల్లోని గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయిలో కమిటీలు పనిచేస్తున్నాయ న్నారు. గిరిజన ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధి రుణాలను సరైన విధంగా ఉపయోగించుకుంటూ తమతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గిరిజన స్వాభిమాన ఉత్సవాల ప్రాధాన్యతను జిల్లా గిరిజన సంక్షేమం, సాధికారత అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి వివరించారు. గిరిజనుల విద్యకు, నైపుణ్యాభివృద్ధికి బాల భవన్ చేస్తున్న కృషిని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోసెఫ్ తంబి వివరించారు. అదేవిధంగా బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న యోధునిగా గుర్తింపు సాధించిన భగవాన్ బిర్సా ముండా పోరాట పటిమను, ఆయన ఆశయాలను డా. బి.జ్యోతిలాల్ నాయక్ వివరించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, గిరిజనులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పథకం - పేదల జీవితాలకు ఆశాకిరణం

రెడ్డిగూడెం, నవంబర్ 1, మేజర్ న్యూస్: రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మిట్టగూడెం బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా నాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, జనాలపాటి వేణుగోపాల రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం పేద వర్గాల సంక్షేమానికి మూలస్తంభం అని ప్రతి బలహీన వర్గ కుటుంబంలో ఆశ, భరోసా నింపుతున్న ఈ పథకం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని సమాజంలోని ప్రతి వ్యక్తికీ ప్రభుత్వం అండగా నిలబడాలని, అర్హత ఉన్నవారికి ఈ పింఛన్ చేరేలా మనం కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా పింఛన్ అందుకుంటున్న లబ్ధిదారులతో నాగేశ్వరరెడ్డి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చాట్ల చందా, పిఎసిఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి, పైడిమర్ల కిరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండపల్లి బాబు, బోరారెడ్డి, కాంతారెడ్డి, డి సి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మల్లాది పోతురాజు, బిజెపి మండల అధ్యక్షులు బోల్లి పోగు ప్రకాశం, రత్తారెడ్డి, పవన్, నాగరాజు, వెంకట్రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు మండలంలో 93 శాతం ఫింఛన్ల పంపిణీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ నవంబరు 01 :** గుడ్లవల్లేరు మండలంలో 6992 ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లకు గాను 6509 మందికి 2కోట్ల 84లక్షల 39వేల 5వందల రూపాయలు 93.09 శాతం పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ తెలిపారు. నవంబరు మాసం ఫింఛన్ల పంపిణీని శనివారం ఉదయం గుడ్లవల్లేరు గ్రామంలో ప్రారంభించారు. ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఓ ఇమ్రాన్ తోపాటు పంపిణీ అధికారి వీఆర్వో ఎస్ ప్రకాష్, గ్రామ పెద్దలు సూరపనేని పరంధామయ్య పాల్గొన్నారు. అదేవిధంగా గుడ్లవల్లేరు మండలంలోని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లు పంపిణీ చేసిన పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, పంచాయతీ, సచివాలయాల సిబ్బంది తదితరులను ఎంపిడిఓ ఇమ్రాన్ అభినందించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళి



**నాగాయలంక నవంబర్ 1 మేజర్ న్యూస్ :** రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నవంబర్ 1 నాగాయలంకలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ఆ మహానుభావుడు చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడినారు. నాగాయలంక మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ చిట్టా. శివ నాగేశ్వరరావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమానికి వాసవి ఆలయ కమిటీ చైర్మన్ చిట్టా సాంబశివరావు, తాడికొండ సత్యనారాయణ, చిట్టా వీర అన్నపూర్ణయ్య, కొల్లూరు రామకృష్ణ, వాసవి సేవాదళ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ



**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు మండలం పినపాక గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన జి కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని వైకాపా దుష్ప్రచారాలు నమ్మవద్దని, ఫేక్ పార్టీ చేసే దుష్పచారాలు, దుష్పరిణామాలు ఎప్పటికప్పుడు పించణ్ లబ్ధిదారులు తిప్పికొట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మాకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల మా ఇంటి దగ్గరే పించణ్ పంపిణీ చేస్తున్నారని మీ ద్వారా వారికి బుద్ధి చెప్పాలని లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలి శ్రీనివాసరావు,, సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నడకుదురులో పంటలు పరిశీలించిన ఎమ్మెల్యే



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం నడకుదురులో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం తుఫాన్ గాలులు, వర్షాలకు దెబ్బ తిన్న వాణిజ్య పంటలను పరిశీలించారు. ప్రభుత్వం తుఫాన్ నష్టం అంచనా వేయించి సకాలంలో రైతులకు భరోసా ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్లు గుత్తికొండ వంశీకృష్ణ, పెద్దిబోయిన హరనాథ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నాదెళ్ల వెంకట నరసయ్య, మాజీ సర్పంచ్ మాతంగి వేణు, టీడీపీ గ్రామ కన్వీనర్ కైతేపల్లి శ్రీనుబాబు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన డైరెక్టర్ దొండపాటి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కీర్తిరాయునిగూడెం గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని వైసీపీ దుష్ప్రచారాలు నమ్మవద్దని, ఫేక్ పార్టీ చేసే దుష్పచారాలు, దుష్పరిణామాలు ఎప్పటికప్పుడు పించణ్ లబ్ధిదారులు తిప్పికొట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మాకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల మా ఇంటి దగ్గరే పించణ్ పంపిణీ చేస్తున్నారని మీ ద్వారా వారికి బుద్ధి చెప్పాలని లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చనుమోలు శ్రీనివాసరావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట మాధవరావు, సీనియర్ నాయకులు బండారు నరసింహారావు, నాగులపాటి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ యంత్రాంగం ఉత్తమ సేవలు అందించారు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మొంథా తుఫానులో ప్రభుత్వ యంత్రాంగం ఉత్తమ సేవలు అందించారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు ప్రభుత్వ సహాయం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తుఫాన్ బాధితులకు ప్రభుత్వం ద్వారా బియ్యం, కందిపప్పు, నూనె, బంగాళ దుంపలు, ఉల్లిపాయలు, పంచదార పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నూకల వెంకటేశ్వరరావు, చల్లపల్లి పిఏసిఎస్ చైర్మన్ బొందలపాటి వీరబాబు, ఏఎంసీ డైరెక్టర్లు సూదాని నందగోపాల్, ఇబ్రహీం, నాయకులు గంగిశెట్టి బాబు రాజేంద్ర, యడ్లపల్లి లక్ష్మణరావు, పంచాయతీ ఈఓ చండిక ఉమా మహేశ్వరరావు, వీఆర్ఓ తూము శ్రీనివాసరావు, డీలర్ చింతారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంట నష్టాన్ని నమోదు చేస్తున్న అధికారులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావంతో గుడ్లవల్లేరు మండలంలో దెబ్బతిన్నటువంటి వరి వంటను ప్రభుత్వం ఆదేశాలు మేరకు గుడ్లవల్లేరు వీఆర్వో ఎస్ ప్రకాష్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ప్రసన్న శనివారం పరిశీలించి నమోదు చేసుకున్నారు. ప్రస్తుతానికి మండలంలో 9000 హెక్టార్లు వరి సాగు సాగు చేయగా 1502 హెక్టార్లు వరి పంట దెబ్బతిన్నట్లుగా ప్రాథమిక పంట నష్టం జరిగిందన్న అంచనాను వ్యవసాయ, రెవెన్యూ అధికారులు స్వయంగా అన్ని గ్రామాల్లో పంట నష్టాన్ని యాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది. కార్యక్రమంలో గుడ్లవల్లేరు పిఏసిఎస్ అధ్యక్షులు యెనిగళ్ళ నాగేశ్వరరావు, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు వల్లభనేని రంగబాబు, రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా

# విద్యార్థులతో ఓపెన్ హౌస్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయ పోలీస్ పెరేడ్ మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, హాజరయి విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి నాయుడు, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ సత్యనారాయణ, బందరు డిఎస్పి సిహెచ్ రాజా, పట్టణ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐలు



సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మచిలీపట్నం పట్టణ పరిధిలోని వివిధ పాఠశాలల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శనకు ఉంచిన ఆయుధాలను తిలకించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్ధిని, విద్యార్దులకు పోలీసులు శాంతి





భద్రతలు కాపాడటానికి,సంఘవిద్రోహశక్తులను నిరోధించడానికి వినియోగించే అత్యాదునిక ఆయుధాలు, ఎ కే 47, మెషిన్ గన్లు, రివాల్వర్లు పిస్టల్ లు, గ్రేనేడ్లు, టియర్ గ్యాస్ షెల్, వైర్ లెస్ సెట్, డిహెచ్ఎండి, హెచ్ హెచ్ ఎండి, బాంబు డిస్పోజల్ సిబ్బంది వినియోగించే పరికరాలు, నేరం జరిగినప్పుడు క్లూస్ టీం ఏ విధంగా ఆధారాలు సేకరించేది, వారి దర్యాప్తులో ఉపయోగించే పరికరాలు, వైట్ కలర్, లోన్ యాప్, ఓటిపి వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐటి వింగ్ సిబ్బంది ప్రదర్శించిన పోస్టర్లు,డాగ్ స్క్వాడ్ వారు వినియోగించే పరికరాలు, పోలీసు జాగిలాలు, సమాచారం కోసం ఉపయోగించే మ్యాన్ ఫ్యాక్, మొదలగు వాటి పని తీరు గురించి విద్యార్థిని, విద్యార్దులకు వివరించడం జరిగింది.ఎస్పీ స్వయంగా వివిధ రకాల ఆయుధాల పనితీరు ఏ విధంగా ఉండేది, వాటిని ఎలా హ్యాండిల్ చేయాలి మొదలైన విషయాలను విద్యార్థులకు వివరించారు.కొన్ని ఆయుధాలను ఎస్పీ స్వయంగా టార్గెట్ పై ఉపయోగించి అవి ఎలా పని చేస్తాయి, వాటితో జనసమూహం అధికంగా గుమి గూడినప్పుడు ఏ విధంగా చెదరగొట్టవచ్చు అనే విషయాలు విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శించారు. అంతేకాక శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా ఉపయోగించే వజ్రా వాహనాన్ని ఏ విధంగా ఉపయోగిస్తారు, దానిని ఫైర్ చేసినప్పుడు దాని యొక్క ప్రభావం ఏ విధంగా ఉంటుందో ఎస్పీ స్వయంగా చూశారు.విద్యార్థులు ఆద్యంతం ఆసక్తితో మరిన్ని ప్రశ్నలు అడిగి వాటి గురించి అదనపు సమాచారం తెలుసుకున్నారు. విద్యార్థిని, విద్యార్దులు వాటి పని తీరు తెలుసుకొని, ఆనందం వ్యక్తం చేసారు.ఎస్పీ వి విద్యసాగర్ నాయుడు మాట్లాడుతూ,ప్రజల రక్షణ, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ శాఖ యొక్క విధి నిర్వహణ, వారు విధుల్లో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలు గూర్చి ప్రజలకు తెలుసుకోవాలని ఉచ్చుకత ఉంటుందని, అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అన్ని రకాల ఆయుధాలు వాటి యొక్క పనితీరును ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ప్రదర్శించడం జరుగుతుందన్నారు.వీటిని విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. పోలీసులు వారి యొక్క విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల వాహనాలు, అన్నింటిని పరిశీలించారు.పోలీస్ జాగిలాలు యొక్క ప్రదర్శన ఆద్యంతం విద్యార్థులను ఆకట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


## నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించండి : మాజీ ఎమ్మెల్యే కైలే





**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలంలోని పలు గ్రామాలలో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన పంట పొలాలను పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నష్టపోయిన పంట వివరాలను రైతులు ఆయనకు వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని అనిల్ కుమార్ ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన రైతులను ప్రతి ఒక్కరిని ఆదుకునేలా చూడాలని ఆయన వ్యవసాయ అధికారులను కూడా కోరారు. మండల పరిధిలోని మోపర్రు, వెంట్రప్రగడ, పెదపారుపూడి గ్రామాలలో ఆయన పర్యటించి నష్టపోయిన వరి పైరులను పరిశీలించారు. అనంతరం రైతు సేవా కేంద్రానికి వెళ్లి అక్కడ సిబ్బందితో పంట నష్టం జరిగిన తీరు గురించి చర్చించారు. నష్టపోయిన ఏ ఒక్కరిని వదలకుండా పంట నష్టం వివరాలను సక్రమంగా నమోదు చేసి అందరికీ నష్టపరిహారం అందేలా చూడాలని ఈ సందర్భంగా వారిని అనిల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగం సురేష్, మోపర్రు గ్రామ సర్పంచ్ జూపల్లి శేఖర్, రావులపాడు సర్పంచ్ గోళ్ళ సోమేశ్వరరావు, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బొడ్డు రమేష్ యాదవ్, పార్టీ నాయకులు జాజుల చిన్నారి, జాజుల నాగరాజు, రేమల్లె సువర్ణ రాజు, పొనుగంటి సువర్ణరాజు, మూల్పూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమద్దాలిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించిన ఎమ్మెల్యే





**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో శనివారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఒకవైపు రాష్ట్రంలో తుఫాన్ కారణంగా పెద్ద ఎత్తున నష్టం జరిగినా రాష్ట్ర ప్రభుత్వం 1వ తేదీన టంఛన్ గా పింఛన్ అందించేందుకు తగిన ఏర్పాట్లు చేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రభుత్వం చిత్తశుద్ధితో అందిస్తోందన్నారు. ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం పెంచిన పింఛన్లను 1వ తేదీని లబ్ధిదారులకు అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తోందన్నారు. గ్రామానికి చెందిన డొక్కు నాగేశ్వరరావుకు వికలాంగుల పింఛన్ 6వేల రూపాయలను కుమార్ రాజా చేతుల మీదుగా అందించారు. అలాగే గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అంగడాల వెంకటేశ్వరమ్మకు వృద్ధాప్య పింఛన్ 4 వేల రూపాయలను కుమార్ రాజా స్వయంగా అందించారు. అలాగే గ్రామంలో నూతనంగా తమ్మన విజయలక్ష్మికి నూతనంగా వితంతువు పింఛను మంజూరు కాగా ఆమెకు కూడా ఎమ్మెల్యే పింఛను అందించారు. అంతేకాక కొలుసు రమేష్, డొక్కు నాగేశ్వరరావు లకు వికలాంగ పింఛను 6వేల రూపాయలు వంతున కుమార్ రాజా అందజేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కళాపీఠంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు

**మొవ్వ మేజర్ న్యూస్ :** నాట్య క్షేత్రం కూచిపూడి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠంలో శనివారం ప్రధానాచార్యులు (పూర్తి అదనపు బాధ్యతలు) డాక్టర్ ఎం శ్రీనివాసరావు సూచనలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కోసం పోరాడి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ ఎన్ వెంకటేశ్వరరావు, టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తిహరినాధ శాస్త్రి, లైబ్రీరియన్ వై.వి ఫణి కుమార్, సవార్డినేట్ సుశీల, సిబ్బంది పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999